విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 195 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జనవరి 2025 | వెల : రూ 10/-

# కుమ్మరులను బిసి బీ గ్రూపులో చేర్చడం పేరు గొప్పగా చెప్పుకోవడం వల్లనే గతంలో జరిగింది.

హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ

కుమ్మరులను బీసీ బి గ్రూప్ లో వేయడానికి గతంలో దశాబ్దాల క్రితం జరిగిన విచారణలో అప్పుడు

శాలివాహన చక్రవర్తి కుమ్మరి కులస్తుడే

మైసూరు మహారాజు కుమ్మరి కులస్తుడే

ఈ విధంగా గొప్పగా చెప్పుకోవడం వలన ఇది చక్రవర్తులు రాజులకు సంబంధించిన కులము పెద్ద కులము అని చెప్పి బిసి బి గ్రూపులో కుమ్మర కులాన్ని వేసినట్లుగా ఒక రిటైర్డ్ జిల్లా స్థాయి జడ్జి కే రాజన్న గారు ఒక సందర్భంలో జన్నారంలో మా పదుగురి సమక్షంలో జరిగిన చర్చలో ఈ విషయం ప్రస్తావించాడు ఆ విధంగా ఆ పేరు గొప్ప చెప్పడం వలన బీసీ బీ గ్రూపులో కుమ్మర కులాన్ని వేయవలసి వచ్చిందని రాజన్న గారు అన్నారు

ఇప్పుడు చక్రవర్తులు రాజులు కాకుండా ప్రజాపతి అనే దేవుని పేరే చేర్చడం వలన ఈ కులస్తులు కొంతమంది మధ్యతరగతి కుటుంబాలలో ప్రజాపతి అని పేరు తగిలించుకొని సంబరపడుతున్నారు. కానీ వాస్తవంగా ఏ గ్రామం వెళ్లి ఏ కుమ్మర కులస్తులను అడిగిన మేము కుమ్మరులము అని మాత్రమే చెప్పుకునే పరిస్థితి ఉన్నది. గ్రామంలోని ఇతర కులాల వేల మంది జనం ఉన్న కూడా ఆ జనము కుమ్మర అనే సంబోదిస్తారు ఇప్పుడు కొత్తగా ప్రజాపతి అనే పేరును తగిలించుకోవడం వలన గ్రామాలలో ప్రజల్లో పెద్ద కన్ఫ్యూజన్ ఏర్పడుతుంది కాబట్టి ఇంతకుముందు కులాల కుమ్మర అనే రెండు పేర్లు మాత్రమే ఉండేవి. తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలోని కొన్ని జిల్లాల్లో శాలివాహన అనే పేరు వాడుకలో ఉన్నందున వాళ్లు ప్రతిపాదించినందున శాలివాహన పేరును గెజిట్ లో చేర్చినారు ఇప్పుడు అవకాశం లభించిందని ఈ కులాల సవరణలో ప్రజాపతి అనే పేరు కొందరు నాయకులు ప్రతిపాదించినట్లు ఉన్నది అసలు తెలంగాణ రాష్ట్రంలో ఏ రాష్ట్రస్థాయి కుమ్మర సంఘం కూడా కులస్తులకు సేవ చేస్తున్న సంఘాలు గాని నాయకులు గాని లేరు. నేనెరిగిన ఈ 70 ఏళ్ల వయసులో 50 ఏళ్ల రాజకీయ అనుభవంలో తెలంగాణ రాష్ట్రంలోని కుమ్మరి కుల సమాజానికి సేవ చేసిన సంఘముగాని రాష్ట్రస్థాయి నాయకుడు గాని లేరు. కేవలం ఎన్నికల అప్పుడు పార్టీల మెప్పు పొందటానికి కొద్దిగా కాళ్లు చేతులు ఆడిస్తే పార్టీ నాయకుల మెప్పు పొంది తిరిగి మూలకే కూర్చుంటున్నారు ఇలాంటి పరిస్థితుల్లో ఈ కుమ్మరి కులానికి రాష్ట్రంలో మరింత గౌరవము దక్కకుండా రాష్ట్ర ప్రజలను కుమ్మర కులస్తులను కన్ఫ్యూజ్ కాకుండా కేవలం పాత పేర్లతోనే కొనసాగించుటకు రాష్ట్ర సంఘాల అధ్యక్షులు ఈనెల 18వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించే అవకాశం ఉన్నందున ఈ విషయంగా వినతిపత్రాలు అందజేసి కుమ్మరగానే కొనసాగించుటకు ప్రయత్నం చేయగలరు ఇక నేను కాంగ్రెస్ నాయకునిగా 1986 నుండి 1990 వరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా లక్షెట్టిపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రివర్యులు గౌరవనీయులు జీ వీ సుధాకర్ రావు గారి అనుచరునిగా జన్నారం మండల పార్టీ ఇన్చార్జిగా 1989లో ఎమ్మెల్యేగా అతను జన్నారం మండలానికి 300 ఇందిరమ్మ ఇండ్లు లెటర్ ప్యాడ్ పై ఆర్డర్ రాసి ఇచ్చినప్పటికీ నేను 575 ఇండ్లు నిర్మించుకోవడానికి ప్రజలకు అవకాశం కల్పించినాను. ఆ సమయంలో కుమ్మరి కుటుంబాలు గల 5-6 గ్రామాలలో కుమ్మరి కులస్తులందరికీ ఇండ్లు నిర్మించుకోవడానికి అవకాశం కల్పించినాను. అతను గౌరవనీయులు జీ వీ సుధాకర్ రావు గారు 1989లో గెలిచినారు. ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత 575 ఇండ్లకు డబ్బు ఇప్పించినాను. ఇది కాంగ్రెస్ నాయకునిగా నేను చేసిన నా బాధ్యత అలాగే 1992 లో 12 మందికి ఖాదీ బోర్డు ద్వారా నాలుగు వేల రూపాయల చొప్పున రుణం ఇప్పించినాను అది తిరిగి ఎవరూ చెల్లించలేదు. ఈ విధంగా కుమ్మరులకు నేను రెండు విధాల సహకరించడం జరిగినది. కోడూరి చంద్రయ్య కుమ్మర

## 8 కులాల పేర్ల మార్పుపై నోటిఫికేషన్

- అభ్యంతరాలుంటే 18లోపు చెప్పాలన్న బీసీ కమిషన్

ఈనాడు, హైదరాబాద్: బీసీ జాబితాలోని ఎనిమిది కులాల పేర్లు మార్చాలని, కొన్ని పర్యాయపదాలు జోడించాలని వచ్చిన ప్రతిపాదనలపై అభ్యంతరాలు కోరుతూ తెలంగాణ బీసీ కమిషన్ నోటిఫికేషన్ జారీచేసింది. కొన్ని పేర్లను సమాజంలో చులకనగా వినియోగిస్తున్నారని.. వాటిని మార్చాలని కమిషన్ నిర్వహించిన బహిరంగ విచారణతోపాటు కార్యాలయంలోనూ పలువురు విన్నవించారు. కుల సంఘాల ప్రతినిధులతో ఇప్పటికే ప్రాథమిక చర్చలు నిర్వహించిన కమిషన్.. పేరు మార్పులపై అభ్యంతరాలున్నా, ఇతర పర్యాయపదాలు ఉన్నా తెలియజేయాలని కోరింది. ఈ నెల 18 వరకు హైదరాబాద్ జలమండలి ఆవరణలోని తమ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అభ్యంతరాలు నమోదు చేయవచ్చని కమిషన్ కార్యదర్శి బాలమాయాదేవి తెలిపారు.

| ప్రస్తుత పేరు | గ్రూపు | క్రమ సంఖ్య | ప్రతిపాదిత పేరు/మార్పు |
|---|---|---|---|
| దొమ్మర | ఏ | 7 | గాద వంశీయ |
| వంశరాజ్/పిచ్చగుంట్ల | ఏ | 18 | పిచ్చగుంట్ల తొలగింపు |
| తమ్మలి(బ్రాహ్మణేతరులు, శూద్రులు) | డీ | 29 | బ్రాహ్మణేతర, శూద్ర పదాల తొలగింపు |
| బుడబుక్కల | ఏ | 4 | ఆరె క్షత్రియజోషి/ శివక్షత్రియ/ రామజోషి |
| కుమ్మర లేదా కులాల, శాలివాహన | బీ | 8 | ప్రజాపతి పర్యాయపదం చేర్పు |
| రజక(చాకలి, వన్నర్) | ఏ | 5 | వన్నర్ తొలగించి దోబి పర్యాయపదం చేర్పు |
| చిప్పోళ్లు(మేర) | డీ | 5 | మేర |
| వీరముష్టి(నెట్టికోటాల), వీరభద్రీయ | ఏ | 23 | వీరభద్రీయ |



కోడూరి చంద్రయ్య కుమ్మర



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

